BHARATH SAMACHAR DIGITAL

29, జనవరి 2026, గురువారం భారత్ సమాచార్

పులికనుమ ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదల



భారత్ సమాచార్, కర్నూలు జిల్లా: పెద్దకడబూరు మండలంలోని పులికనుమ ప్రాజెక్టు ద్వారా ఎల్లెల్సీ ప్రాంతానికి సాగునీటిని గురువారం విడుదల చేశారు. ఇరిగేషన్ జేఈ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, రమాకాంతరెడ్డి, ఈరన్న తదితరులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రాజెక్టు గేట్లను ఎత్తారు. ఎండిపోతున్న పంటలను కాపాడే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. సకాలంలో నీరు అందడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. సాగునీటి విడుదలతో పంటలకు ప్రాణం పోసినట్లయ్యిందని రైతులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు అవసరమైన సమయంలో నీటి సరఫరా కొనసాగిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar